RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | శనివారం 7 డిసెంబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 208 | పేజీలు: 4 | వెల: రూ.5/-

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేసీఆర్

**8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం**

**ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్**



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. సచివాలయంలో ..మిగతా 2లో

## పోలీస్ శాఖపై సీఎం వరాల జల్లు



- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి
- హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ..మిగతా 2లో



## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

**ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్**

**పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్**

**పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు ..మిగతా 2లో

## వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

2

**15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ**

**వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి**

**డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం**

**డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు**

**ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్**

## బీడీఎల్ అలుపెరుగని కార్మిక నాయకుని పదవీ విరమణ- అనురాగ ఆప్యాయత

**35 ఏళ్ళ బీడీఎల్ కార్మికులతో బంధం**

**ఐఎన్‌టియుసి నాయకుడు-బానూర్ గ్రామ అంబరి యాదగిరి ప్రభాత సూర్యుడుతో ప్రత్యేకం**

బిడియల్ పదవి విరామం అనంతరం ఊరేగింపుగా అంబరి కుటుంబ సభ్యులు





అంబరి యాదగిరి దంపతులతో సహచర బీడీయల్ మిత్రబంధం

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): భారత డైనమిక్స్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ) బీడీఎల్ పరిశ్రమ పటాన్ చెరువు మండల భానూరు లో ఉన్న బీడీఎల్ పరిశ్రమలో 35 సంవత్సరాల సుదీర్ఘ కాలం కార్మికుడిగా సేవలు అందిస్తూ, తోటి కార్మికుల సమస్యల పరిష్కారాని కై, ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘంలో , క్రియాశీలకంగా పనిచేస్తూ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా 4 సంవత్సరాలు , సీనియర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మరో 4 సంవత్సరాలు, ఓ బి సి అసోసియేషన్ సభ్యుడిగా కొనసాగి , తోటి కార్మికుల కుటుంబాల పట్ల, సోదర భావంతో మెదులుతూ అందరి తలలో నాలిక లాగా, అన్ని కుటుంబాలతో అల్లుకుంటూ 35 సంవత్సరాల సుదీర్ఘ కాలం భానుర్ బీడీఎల్ పరిశ్రమలో కార్మికునిగా సేవలు అందించిన అంబరి యాదగిరి ప్రభాత సూర్యుడుతో మాట్లాడుతూ, తమ తండ్రిగారైన అంబరి రాములు కాంగ్రెస్ పార్టీ తరపున పటాన్చెరు మండల ఉపాధ్యక్షుడుగా పనిచేసే రోజుల లోనే, భానూర్ లో బీడీఎల్ పరిశ్రమ ఏర్పాటుకు బీజం పడిందని అన్నారు. భానురులో బీడీఎల్ పరిశ్రమ రావడానికి తన తండ్రి అయిన అంబరి రాములు సేవలు కూడా ఉన్నాయని అన్నారు. 35 సంవత్సరాలు బీడీఎల్ పరిశ్రమ తో పాటు, కార్మికుల కుటుంబాలతో, తోటి సహచర కార్మికులతో అవినాభావ సంబంధం ఉన్నదని అన్నారు. నవంబర్ 30 శనివారం నాడు బీడీఎల్ యూనియన్ కార్యాలయం లో తోటి కార్మికులు,సహచర మిత్రులు శాలువాలు కప్పి, పూలదండలు వేసి తనను గౌరవిస్తున్న,గడియలు గుర్తు చేసుకుంటే దుఃఖం ఆగడం లేదు అని అన్నారు.పదవీ విరమణ చేస్తున్నరోజున చాలా భావోద్వేగానికి గురి అయ్యానని అన్నారు.తమ గ్రామము బానూరు కావడం వల్ల ఎల్లవేళ లా గ్రామంలోనే ఉంటూ,తమ తోటి సహచర కార్మికులను,కార్మికుల కుటుంబాలను కలుసుకుంటూ, మంచి చెడులను తెలుసుకుంటూ, అందుబాటులోఉంటానని అన్నారు.అంతే కాకుండా ప్రజా సేవలు చేయడం తమ కుటుంబ పూర్వికులతో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ త్వరలోనే ప్రత్యక్ష రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిపారు, పూర్తికాలం ప్రజా సేవకే అంకితమైపోతానని అన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు "బీడీఎల్" పరిశ్రమలోపని చేస్తున్న కార్మికుల వెంటే ఉంటానని భావోద్వేగంతో అంబరి యాదగిరి అన్నారు.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



పటాన్చెరు రుద్రారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న బి ఎస్ పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు నర్సింగరావు

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనమైన నివాళి

### బి ఎస్ పి- నర్సింగ్ రావు

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రుద్రారం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళి అర్పించినట్లు బహుజన సమాజ్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు చెప్పారు. శుక్రవారం పటాన్చెరువు మండలంలోని రుద్రారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి గ్రామంలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా తెలిపారు. దేశ బహుజను లకు ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొని ఆడారు. దేశ బహు జనులు రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారంటే దానికి కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాధికారం వైపు దేశ బహుజనులు సంగటితం కావలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి సీనియర్ నాయకులు శభాష్ శ్రీనివాస్ ముదిరాజ్. యువసేన సంగం నాయకులు నారాయణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్ రుద్రారం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పెద్ద బోధిల సురేంద్ర, బుర్రా శ్రీనివాస్, ఫరా రమేష్, హేమంత్ సురన్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై సీఎం వరాల జల్లు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉ ందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హెూం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శు భవార్త చెప్పారు. ఎవరైనా హెూం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హెూం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హెూంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.





పటాన్ చెరువు రామచంద్రపురం డివిజన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ప్రసంగిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైతన్య శీలి - అక్షరమే ఆయుధం

### బిజెపి అధ్యక్షులు - గోదావరి అంజిరెడ్డి

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ చైతన్య శీలి, అక్షరాన్ని ఆయుధం గా చేసుకున్న మహెూన్నత మేధావి అని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా చేతబట్టి దేశ జనాభాలో అధికంగా ఉన్న తాడిత, పీడిత ప్రజలు ఆర్థికంగా నిల దొక్కుకున్న రోజునే దేశానికి నిజమైన స్వాతంత్రం అని కొనియాడిన బీదల బాంధవ్యుడు అని అన్నారు. గొప్ప స్ఫూర్తితో దళిత, బహుజనుల వర్గాలకు భారత రాజ్యాంగ రూపకల్పన లో ఆయా వర్గాలకు రిజర్వేషన్లను పొందుపరచిన విషయం గుర్తు చేశారు. ప్రపంచ మేధావి కావుననే భారత ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారత రత్న బిరుదు నిచ్చి గౌరవంగా సత్కరించడం. జరిగిందని అన్నారు. అహర్నిశలు దేశం కోసమే తన జీవిత కాలం త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని అన్నారు. ప్రజలలో సమతామమతలను కాంక్షించిన కర్మయోగి అని కొని ఆడుతూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బలరాం, జగదీష్, రమేష్, చందు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో

## సమావేశం కానున్న కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి...**

ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.



### 51 గ్రామాల విలీనానికి

# లైన్ క్లియర్

**మొదటి పేజీ తరువాయి...**

విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి. విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డాలర్కు ప్రత్యామ్నాయం లేదు

### డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు

### డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** అంతర్జాతీయ వ్యాపారంలో డాలర్కు ప్రత్యామ్నాయం లేదని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు పెంచుతామని చెప్పారు. అమెరికాకు ఆ దేశాలు ఉత్పత్తి చేసే వస్తువులపై పన్నులు 100 శాతం పెంచుతామని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటామని, డాలర్కు దూరంగా జరిగే దేశాలకు అమెరికా ఆర్థిక వ్యవస్థలో చోటుండదని హెచ్చరించారు. అమెరికాకు ఎగుమతుల విషయం మర్చిపోవాల్సి వస్తుందని వివరించారు. అక్టోబర్లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్కు బదులుగా స్థానిక కరెన్సీ వాడాలని నిర్ణయించాయి. దీనివల్ల స్థానిక కరెన్సీ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డాయి. ఈ సమావేశంలో ఈజిప్ట్, ఇరాన్, యూఏఈ ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపాయి. ఓ డిక్లరేషన్పై బ్రిక్స్ దేశాలు సంతకం చేశాయి. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ ఇండియా సహా బ్రిక్స్ దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు.

## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

### చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హెూదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ





**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య తనిఖీ చేసి నిల్వలను మరియు స్టాక్ రిజిస్టార్ ను పరిశీలించారు. అదేవిదంగా పుల్లయ్య బంజర గ్రామంలో వరి కొయ్యలను కాల్చి వెయ్యడం చూసి ఆగి రైతులతో వరి కొయ్యలను కాల్చడం వలన కలుగు నష్టాలను వివరించారు. వరి కొయ్యలను కాల్చ కుండా సింగిల్ సూపర్ పాస్ఫేట్ చల్లి కలియ దున్నడం వలన తొందరగా మాగి నెలకు సారం వంతమైన మంచి లాభాలు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యం రూప, పుల్లయ్య బంజార రైతులు పాల్గొన్నారు.



## పసుమముల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**అబ్దుల్లాపూర్‌మెట్-ప్రభాత సూర్యుడు:** భారత రాజ్యాంగ నిర్మాత, అనగారిని వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాములలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏల రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలు ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సర్పల్లి నర్సింగరావు, నాయకులు సంఘీ బిక్షపతి, బందం శ్రీనివాస్, రామస్వామి, ఏల శ్రీనివాస్, ఎల రాజు, నాగేశ్వరరావు, పెరక శ్రీధర్, ఏల జంగయ్య, రాకేష్, ఎల మధు, దర్శనం జంగయ్య తదితరులు ఉన్నారు.




RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com


## ఓపెనింగ్‌లే కాదు.. వినియోగంలోకి తేవడం తెలుసు

**హడావిడి శంకుస్థాపనలు చేసింది మీరు . పూర్తి చేస్తున్నది మేము.**
**పార్టీ ఏదైనా ప్రజాసంక్షేమమే.. తుమ్మల ధ్యేయం.**
**సామాన్య ప్రజలను విస్మరించింది బిఆర్ఎస్ కాదా...?**
**కల్లూరు మీడియా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజదేవి**



**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** డిసెంబర్ 6గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా సామాన్య ప్రజలను విస్మరించింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా..? ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించటం మీకు తగునా..? ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి పై ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించుకుంటుంటే ఓర్వలేక, అసూయతో ప్రభుత్వం పై బురద చల్లుతున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పై కల్లూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి అన్నారు. సత్తుపల్లి మండలంలోని కృష్టారం గ్రామంలోని మంత్రి తుమ్మలపై కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూన్నట్లు అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల హామీతో అమలులోకి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలను పూర్తిచేసుకుని ఆరవ గ్యారెంటీ ఇందిరమ్మ ఇళ్ళకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలియదా.? అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని ఇచ్చారా?. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన సంగతి మరిచారా..? నిరుద్యోగ భృతి ఇచ్చారా..? పది సంవత్సరాల పాలనలో ఒక్క తెల్ల రేషన్ కారడైన అందించారా.?

ఆసరా కోసం ఎదురుచూసిన వితంతువులు, దివ్యాంగులకు, భరోసా ఎక్కడ కల్పించారు..? కుటుంబ పోషణ కోసం వ్యవసాయ కూలీలుగా మారిన కౌలుదారులకు మీరిచ్చిన గౌరవం ఏంటి.? అబాస్ పాలు చేయడం తప్ప. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాసిరకం నిర్మాణాలు చేస్తిరి.. ఏడాది తిరక్క ముందే మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచే.. ఇదేనా మీరుచేసిన అభివృద్ధి .? రుణమాఫీ పై ప్రశ్నించే మీకు లెక్కలతో సహా వివరించేందుకు ప్రభుత్వం తరపున మేము సిద్ధమని అన్నారు. రెండు లక్షల పై దాటిన వారికి సాంకేతిక లోపాల కారణంగా కొంతమందికి రాకపోయి ఉండొచ్చు కానీ. రుణమాఫీ చేయలేదనటం సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల వైపు పనిచేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా ఏ పథకమైన కార్యకర్తల కోసమే అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని అన్నారు. మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పచెపితే లక్షల కోట్ల అప్పులు చూపించి అభివృద్ధి చేయలేదనటం. సంవత్సరం టైం ఇచ్చామంటూ గడువులు విధించడం సీనియర్ నాయకుడుగా మీకు తగునా..? అని అన్నారు. రాజకీయంలో అధికారం సహజమేనని కానీ అహంకార స్వభావం దురదృష్టకరం అన్నారు. ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవంలో తుమ్మలను తప్పు పట్టడం మీకు తగునా అని అన్నారు. ఏ పార్టీలో ఉన్న ప్రజా సంక్షేమం కోసం పనిచేయటమే ఆయన అంతిమ ధ్యేయమని నీకు తెలియదా.? అని అన్నారు.

ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఆయనకు ప్రోటోకాల్ విలువలు తెలియవా? దాని గురించి మీరు మాకు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ చోరవతో నియోజకవర్గంలో 60 రోజుల్లో దాదాపు 156 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని అన్నారు. సి ఆర్ ఆర్ బి టి రోడ్లు 30 కోట్లు, ఈజీఎస్ 35 కోట్లు, సి ఎస్ ఆర్ 30 కోట్లు, ఎస్సి రోడ్లు 50 కోట్లు, స్కూల్ పిల్లల కోసం కోటి యాభై లక్షలు రూపాయలు, సింగరేణిలో 80% స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఆర్ అండ్ బి రోడ్లకు 52 కోట్లతో ప్రతిపాదనలు పంపామని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జరిగిందో..? లేదో. అప్పుడే విమర్శించండని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, కె.వి.ఆర్ ,సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాపబత్తిని నగేష్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పరిమి భరత్, మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగ, భాగం ప్రభాకర్ చౌదరి, మట్టా రామకృష్ణా, శ్రీనివాసరావు, మర్సకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వరరావు, బత్తుల రాము, యాస శ్రీకాంత్, బైర్ల కాంతారావు,ఎనుముల రాము, ఉబ్బన శ్రీనివాసరావు, బాజీ, నల్లగట్ల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతితో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రులు

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని హంగులతో రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గంకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మిస్తున్నట్లుగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చిలుకూరు గుట్టల్లో రూ 300 కోట్లతో 22 ఎకరాలలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ 5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. కాంగ్రెస్ హయాంలో విద్యకు పెద్దపీత వేస్తూ విద్యను ప్రతిష్టం చేస్తున్నామని అన్నారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో కష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన పింద్రాతి హనుమంతరావు , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.




## చిలుకూరు ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓకు వినతి పత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆ సంఘం పిలుపుమేరకు శాంతియుత దీక్షలో భాగంగా శుక్రవారం సమగ్ర శిక్షా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంఈఓ గురువయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేసేవరకు, పే స్కేల్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తేజ, స్పందన, ఝాన్సీ రాణి ,సుమలత, విజయనిర్మల ,కవిత రాధ ,శ్రీధర్ ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు పిహెచ్‌సికి నూతన మెడికల్ ఆఫీసర్‌గా అనిల్ కుమార్



**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన మెడికల్ ఆఫీసర్ గా చిలుకూరు గ్రామం కు చెందిన డాక్టర్ కస్తూరి అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే వైద్యం అందేలా చేస్తామని అన్నారు.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా వేడుకలు





**ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో...**
**కల్లూరు ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి**
**జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్రావు.**
**మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ**

**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** నగర పంచాయితీ మెయిన్ రోడ్డున గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వర్ధంతి వేడుకలు జరుపకున్న మండల కాంగ్రెస్ శ్రేణులు. భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తంగా తెలియ చేసిన మహోన్నత కీర్తి శిఖరం, పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహానుభావుడు ప్రపంచ మేధావి, న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, సందర్భంగా ఆ మహానీయుడికి మనసారస్మరించుకుంటూ వారికి ఇవే మా వినమ్ర ఘన నివాళిఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్,పెద్ద బోయిన శీను, కల్లూరు యూత్ అధ్యక్షులు ఆర్లకుంట నరసరావు, మేకతోటి పుల్లారావు, బైర్ల కాంతారావు,మేకల సాంబ,తోట సుబ్బారావు, గుమ్మడిదల ప్రవీణ్ కుమార్, నోటి కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, పసుపులేటి శీను, రాజబోయిన శీను, యాసా శ్రీకాంత్, పొన్నూరు వెంకటేశ్వరరావు, ఖమ్మంపాటి వెంకటేశ్వరరావు, వేం దివాకర్, చందులాల్, జయరాజ.

## పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం: పోలీస్ కమిషనర్

**పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం**





**ఖమ్మం -ప్రభాత సూర్యుడు:** పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కొనియాడారు. 62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని సిటీ పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ముందుగా సాయుధ హోంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలించారు. పరేడ్ కమాండర్ గా ఈ.వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఇటీవల భారీ వరదల సమయంలో తమ ఇల్లు సైతం వరద తాకిడికి గురై కుటుంబం ఇబ్బందులలో వున్నప్పటికి అంకిత భావంతో సమాజ సేవలో నిమగ్నమైయ్యారని అన్నారు. సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ. హోంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర , కేరళ, మధ్యప్రదేశ్ , చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం హోంగార్డుల స్పోర్ట్స్‌మీట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ ,అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి , ఏసీపీ సాంబరాజు,ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్ , నర్సయ్య , హోంగార్డు ఆర్ ఐ సురేష్, శ్రీశైలం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు రేవంత్ రెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు. ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుంభమేళాకు ఆహ్వానించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘమాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

# నాడు వారు... నేడు వీరు... ప్రశ్నిస్తే ఎదురుదాడులు



రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్థించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వల్లె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయ డానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది. రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే. భారత ప్రజాస్వామ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనకు పార్లమెంట్ 'హైజాకింగే' నిజమైన కారణమైతే అందుకు ఎవరిని నిందించాలో అందరికీ తెలిసిందే.

# జనసేనలో బియ్యం చిచ్చు!



ఏపీ రాజకీయాలు కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం చుట్టే సాగుతున్నాయి. అంతేకాదు ఈ వ్యవహారం జనసేనలో చిచ్చు పెట్టినట్టు కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని టిడిపి నేతలు తమకనుకూలంగా మార్చుకుంటున్నట్లు ఇరుపార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది. కాగా కూటమిలోని రెండు పార్టీల మధ్య నెలకొన్న విభేదాలను కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును తన స్వంత అడ్డాగా మార్చుకొని లక్షల టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థ -పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు రవాణా చేసిన వైసిపి నేత తాను కేసుల నుంచి బయట పడేందుకు చక్రం తిప్పుతు న్నట్లు సమాచారం. ఆ మూడు పార్టీలకు చెందిన కొందరి స్వార్థ, రాజకీయ ప్రయోజనాల మూలంగానే బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర దర్యాప్తు, బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక సీజ్, కేసుల నమోదు, బాధ్యులపై చర్యలు చేపట్టట్లేదని ఆరోపణలొస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణాను రాజకీయ విమర్శలకు ఉపయోగించడానికి, వీలైన మేరకు కేసులను తాత్సారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందంటూ సమీక్ష చేసి, కొద్ది మొత్తంలో బియ్యాన్ని పట్టుకొని, ఈ వ్యవహారంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పాత్ర ఉందని ప్రకటిం చారు. అనంతరం కొన్ని మాసాల వరకు ఎలాంటి దర్యాప్తు లేదు. ఇటీవల నెల్లూరు పర్యటనలో ఉన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులు స్టెల్లా నౌక గురించి ఉప్పందించారు. ఆ నౌకను దాటించేస్తారన్న ఆలోచనతో హుటాహుటిన పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టుకు చేరుకొని నౌకలో అక్రమంగా తరలుతున్న బియ్యాన్ని సీజ్ చేయించేందుకు ప్రయత్నించారు. మామూలుగా అయితే తమ పార్టీకి చెందిన నాదెండ్ల మనోహర్ సివిల్ సప్లయిస్ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన్ని అప్రమత్తం చేయకుండా పవన్ కళ్యాణెలి నేరుగా కాకినాడకు వెళ్లడంతో చర్చ మొదలైంది. నాదెండ్లపైనా, సివిల్ సప్లయిస్ అధికారులపై నమ్మకం లేకనే పవన్ నేరుగా రంగంలోకి దిగారనీ చెబుతున్నారు. నాదెండ్ల కావాలనే బియ్యం అక్రమ రవాణాపై సాచివేతగా ఉన్నారని అనుమానించడం వల్లనే పవన్ నేరుగా కార్యరంగంలోకి దిగారని సమాచారం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో కొందరు టిడిపి నేతల ప్రమేయం కూడా ఉందని, వారికి నాదెండ్ల పరోక్షంగా సహకరిస్తున్నారన్న అనుమానం పవన్‌లో ఉందని జనసేన పార్టీలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా, వాటాలు కుదరకనే పవన్ కాకినాడకు వెళ్లారన్న ఆరోపణలు ఇటు జనసేనలో ఒక గ్రూపు నుంచి అటు టిడిపి నుంచి వస్తున్నాయి. మొత్తానికి బియ్యం అక్రమ రవాణా జనసేన ముఖ్య నేతల్లో తీవ్ర విభేదాలకు కారణమైందన్న వాదనలు బయలుదేరాయి. బియ్యం అక్రమ రవాణాకు కొందరు టిడిపి మంత్రుల అండదండలున్నాయని సమాచారం. తమ వారిని రక్షించుకునేందుకు జనసేన మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలను వ్యూహాత్మకంగా ఉపయోగ పెట్టుకుంటున్నట్లు టిడిపి, జనసేన పార్టీల్లో చర్చించుకుంటున్నారు. అందుకే కేబినెట్ సబ్ కమిటీ సమీక్షలకే పరిమితమవుతోందని, ఇప్పటి వరకు ఎలాంటి నిర్దిష్ట చర్యలకు, దర్యాప్తునకు నిర్ణయాలు జరగలేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును నడిపిస్తున్న ఓ వైసిపి కీలక నేత, ఆయన కుటుంబం జనసేన, టిడిపి ఎత్తులను తమకనుకూలంగా మార్చుకుంటున్నారని సమాచారం. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే రైస్ మిల్లర్ల, మాఫియా నెట్ వర్క్ చాలా మట్టుకు కూటమి కనుసన్నల్లోనే ఉందని, వాళ్లని వాళ్లు రక్షించుకునేందుకు ప్రయత్నిస్తారు కాబట్టి మధ్యలో తనకేం కాదని, తాను సులభంగా కేసుల నుంచి బయట పడవచ్చన్న ఆలోచనతో అందుకనుగుణంగా చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

### మాల మహానాడు ఆధ్వర్యంలో

అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేస్తున్న చైర్మన్ జనార్ధన్

చిలుకూరు (ప్రభాత సూర్యుడు): మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతకు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

### తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
### పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

## లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించిన కోర్టు

### నేడు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలించనున్న పోలీసులు

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): వికారాబాద్ జిల్లాలోని లగచర్ల దాడి కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. నరేందర్ రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం నరేందర్ రెడ్డిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆయన ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉన్నారు. అతనిని రేపు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలిస్తారు. రెండు రోజుల పాటు అక్కడ ప్రశ్నిస్తారు.



Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215